
నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 03 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే భాగస్వామిగా కూటమి తరఫున ప్రచారంలో పాల్గొనేందుకు ఢిల్లీకి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డును నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసి మాట్లాడారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తారు. ఇటీవల ఉండవల్లిలోని తన నివాసంలో జరిగిన టీడీపీ ఎంపీల సమావేశంలో సీఎం తన ఢిల్లీ పర్యటనను ధృవీకరించగా.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కూడా ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

### కమిషనర్‌ను
## వదిలే ప్రసక్తే లేదు

- కోర్టు ఆదేశాలను కూడా ఉల్లంఘించారు
- 5వ కమిషనర్ స్వయంగా కోర్టుకు
- హాజరు కావాలని హైకోర్టు ఆదేశాలు జారీ
- మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నిబంధనలకు విరుద్ధంగా బాలకృష్ణారెడ్డి భవనాన్ని కూలదోశారని, నెల్లూరు నగరంలో ఇంకో కమిషనర్ అయితే రాజీనామా చేసి వెళ్లిపోయేవారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం నెల్లూరు సిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి నారాయణకు తొత్తుగా వ్యవహరించడం వల్ల కోర్టులో కమిషనర్ నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రి నారాయణ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న నేతలు, అనుచరులపై దాడులు చేయడం మంచి పద్ధతి -మిగతా 2లో

### నిరుపయోగంగా చెత్త నుండి సంపద
## తయారీ కేంద్రాలు

**పట్టించుకోని అధికారులు**

**ప్రభుత్వ ధనాన్ని లక్షలు వెచ్చించి పంచాయతీలలో నిర్మించిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా తయారై దర్శనమిస్తున్నాయి.**



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :**

ఏఎస్ పేట మండలంలోని 19 పంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే మండలంలోని అన్ని పంచాయతీలలో షెడ్లు, తొట్టెలు, ఒక గది, కంపోస్ట్ పిట్స్ నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ఒక్కొక్క షెడ్డుకు సుమారు రూ.5 లక్షల నుండి రూ.6 లక్షలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేశారు. అయితే మండలంలోని 15 పంచాయతీలలో మాత్రమే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు గ్రామానికి చివరన ఏర్పాటు చేశారు. అలాగే అక్బరాబాదు, కుప్పురుపాడు పంచాయతీలలో వివిధ దశల్లో నిర్మాణ పనులు ఉన్నాయి. వేల్పులగుంట, పందిపాడు, గుంపర్లపాడు గ్రామాల్లో నేటికీ నిర్మాణ పనులు




మిగతా 2లో







## 'నుడా'లో ఇంజనీర్ల కొరత

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో ఇంజనీర్ల కొరత తీవ్రంగా ఉంది. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో అసిస్టెంట్ ఇంజనీర్‌ల కొరత తీవ్రంగా ఉంది. కనీసం ఒక్క అసిస్టెంట్ ఇంజనీర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. నుడాలో ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లు ఉండాల్సి ఉండగా.. కనీసం ఇన్చార్జి ద్వారా కూడా ఒక్క పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. నుడాలో ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు ఉండగా, వారిలో ఒకరికి ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమించారు. నుడా పరిధిలోని లేఅవుట్లను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి అక్కడ లైట్లు, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఉన్నాయా.. లేదా.. తనిఖీ చేయవలసి ఉంది. అయితే నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో ఇంజనీర్లు కొరత తీవ్రంగా ఉండడంతో వారు పూర్తిస్థాయిలో లేఅవుట్‌లను పరిశీలించలేని పరిస్థితి ఏర్పడిందని సమాచారం. దీంతో కొన్ని చోట్ల అక్రమ లేఅవుట్‌లు నుడా పరిధి లో ఉన్నట్లు అధికారులు గుర్తించి చర్యలు చేపడు తున్నారు. నుడాలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అందులో సిబ్బంది లేకపోవడం విశేషం. -మిగతా 2లో

### గంగపట్టణాన్ని దార్మిక పర్యాటక కేంద్రంగా
## అభివృద్ధి చేస్తా



2లో..

- భక్తులకు సౌకర్యాలు కల్పించండి
- అమ్మవారి ఆశీస్సులతో కోవూరు
- నియోజకవర్గం సుభిక్షంగా వర్ధిల్లాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

# 1వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తాం



## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1, 2 డివిజన్‌లలో 20.65 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, ముస్లింల ఖబ్రస్తాన్ పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ పాలకులు ముస్లింల ఖబ్రస్తాన్ పనులను తనపై కోపంతో మధ్యలో నిలిపివేశారన్నారు. మళ్లీ నేడు ఆ పనులకు శంకుస్థాపన చేసి పునః ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఖబ్రస్తాన్ పూర్తి కావడానికి కావలసిన మరికొంత నిధులను కూడా అతి త్వరలో ఏర్పాటు చేసి పూర్తి చేస్తామన్నారు. రూరల్ నియోజకవర్గంలో పెద్ద వార్డు 1వ డివిజన్ అని, ఈ వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి, మరికొంత నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. పేద, నిరుపేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు నివసించే ప్రాంతాలల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి.. అభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కార్పొరేటర్ పడిగినేటి రామ్మోహన్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జులు కుడుముల చిరంజీవి, సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు జావీద్, రాచూరు జానకిరామయ్య, గంగి జయరామిరెడ్డి, ఓటూరు సురేంద్ర యాదవ్, చెవికల సుబ్బరామయ్య, యనమల శేషు, రాచూరు జనార్దన్, శ్రీనివాసులు రెడ్డి, మేకల హరి, అజయ్, హుస్సేన్, బాబు, రాజేష్, షరీఫ్, సర్దార్, గంగాధర్, గౌరి, శశి, గయాజ్, ప్రసాద్, నరసింహ నాయుడు, ప్రసాద్ నాయుడు, తంబి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మని, రిజ్వాన్, తిరుమల, ఖాజా, అజీజ్ ఉల్లా, ఫిరోజ్, రాజు, వెంకటసుబయ్య, షమీ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితురాలికు ఆర్ధిక సాయం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 'అందరూ బాగుండాలి.. అందులో మనం ఉండాలి'.. అనే లక్ష్యంతో పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా నగరంలో జనార్దన్ రెడ్డి కాలనీకి చెందిన సుభాషిణి అనే మహిళకు కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. పవర్ యూత్ స్వచ్ఛంధ సేవా సొసైటీ మెంబర్ అభిషేక్, తాతయ్య, భాస్కర్‌రావు జ్ఞాపకార్ధం సందర్భంగా అనారోగ్య బాధిత కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం పవర్ యూత్ టీమ్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు, అధ్యక్షులు వెంకట సూర్య, అభిషేక్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## చలో హైదరాబాదును విజయవంతం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే లక్షల డప్పులు-వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా, బెజవాడ బాలగువరయ్యులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక షాదీమంజిల్లో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమానికి నియోజవర్గంలోని ఎమ్మార్సీఎస్, అనుబంధ సంఘాలు, మాదిగ ఉపకులాలు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజా, పెంచలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపట్టణాన్ని దార్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా..

- **భక్తులకు సౌకర్యాలు కల్పించండి**
- **అమ్మవారి ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం సుభిక్షంగా వర్ధిల్లాలి**
- **ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** శ్రీ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గంగపట్నం విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ శాంతులతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని సేవించడం వల్ల మానసిక వ్యాధులు, గ్రహ దోషాలు, రోగాలు తొలగిపోతాయన్నారు. గంగపట్నాన్ని ప్రముఖ పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. శక్తి స్వరూపిణిగా ప్రసిద్ధి చెందిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మవారి మహా కుంభాభిషేకం సందర్భంగా వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఇందుకూరుపేట టీడీపీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, బొద్దుకూరు సుధీర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'నుడా'లో ఇంజనీర్లు కొరత

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా నుడా వైస్ చైర్మన్ కూడా ఇన్చార్జ్ ఉండడంతో పూర్తిస్థాయిలో ఆ అధికారి నుడాలో అందుబాటులో లేని పరిస్థితి. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజకు నుడా వైస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడంతో ఆయన పూర్తిస్తాయిలో అందుబాటులో లేకుండాపోయారు. నిత్యం బిజీగా ఉండే నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజకు నుడా వైస్ చైర్మన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో నుడాలో పూర్తి స్థాయిలో ఉండలేకపోతున్నారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అభివృద్ధి దిశగా పయనించాలంటే నుడాలో పూర్తిస్థాయిలో అధికారులను నియమించి నుడా రాబడి పెరిగేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉంది.


## నిరుపయోగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు



(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించలేదు. అలాగే పంచాయతీలలో పూర్తి చేసిన షెడ్లను పంచాయతీ పాలన అధికారులు ఉపయోగంలోకి తీసుకురాలేదని విమర్శలు వినవస్తున్నాయి. గ్రామాల్లో ఉన్న చెత్తను తరలించేందుకు స్వచ్ఛభారత్ ద్వారా ఒక్కొక్క పంచాయతీకి రిక్షాలు, ట్రక్కు, ఆటో, ట్రాక్టరు సమకూర్చడమే కాక గ్రీన్ అంబాసిడర్లను సైతం నియమించడం జరిగింది. అయితే పంచాయతీ పాలకవర్గం గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో పనులు చేయడం మానేశారు. అయితే ప్రభుత్వం అందజేసిన రిక్షాలు, ఆటోలు, ఇతర సామాగ్రి మూలనపడి శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని పంచాయతీలలో గ్రామంలో సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు గ్రామానికి చివరలో ఏర్పాటు చేసిన షెడ్లలో వేయకుండా రోడ్డుకు ఇరువైపులా చెత్తను వేస్తున్నారు. దీంతో ప్రజలు రోగాల బారినపడి అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కమిషనర్‌ను వదిలే ప్రసక్తే లేదు




(మొదటి పేజీ తరువాయి)

కాదన్నారు. మంత్రి నారాయణ ఎన్ని రోజులు రాజకీయాల్లో ఉంటారో తెలియదని పేర్కొన్నారు. వైసీపీ నేత బాలకృష్ణారెడ్డి భవనాన్ని కూల్చివేయడం దుర్మార్గం అన్నారు. బాలకృష్ణారెడ్డి భవనాన్ని కూల్చివేయడం వెనుక నెల్లూరు నగర కమిషనర్ అన్యాయంగా వ్యవహరించారని ఆరోపించారు. గత 50 సంవత్సరాలుగా అక్కడ బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారని చెప్పారు. మంత్రి నారాయణ గతంలో కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు బాలకృష్ణారెడ్డి నివాసం అక్కడున్న సంగతి నారాయణకు తెలియదా.. అని ప్రశ్నించారు. ఖాళీ స్థలాల్లో యజమానులు పన్నులు కట్టకుండా ఉంటే నెల్లూరు నగర కమీషనర్ అక్కడ ఆ భూమిని స్వాధీనం చేసుకుందామని బోర్డులను పెట్టడం దుర్మార్గం అన్నారు. మంత్రి నారాయణ పిచ్చి నారాయణలాగా పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, తప్పు చేసిన అధికారులను వదిలే ప్రసక్తే లేదన్నారు. వైసీపీ నాయకుడు భవనాన్ని కూల్చి వేయడం వల్ల మంత్రి నారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ అప్రతిష్ట మూట కట్టుకుందని వివరించారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా నెల్లూరులో పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలు తధ్యం

▶ జిల్లా సంక్షేమాధికారిణి శోభారాణి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలు అందుకోగలరని, విద్యాభవిష్యత్తుకు పదవతరగతి పునాది అని, మంచి మార్కులతో ఉత్తీర్ణులై బంగారుజీవితానికి బాటలు వేసుకోవాలని నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమాధికారిణి కె.శోభారాణి కోరారు. ఆత్మకూరులోని ఆంధ్రాఇంజనీరింగ్ కాలేజిలో ఆదివారం ఆత్మకూరు, ఉదయగిరి సహాయ సాంఘిక సంక్షేమాధికారులు బ్రహ్మానందాచారి, ఆదిలక్ష్మిల ఆధ్వర్యంలో వసతిగృహాల్లో ఉంటున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రేరణా తరగతులను నిర్వహించగా కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న డిఎస్‌డబ్ల్యువో శోభారాణి జ్యోతిప్రజ్వలనం గావించి ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులు శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివి టెన్త్, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించాలన్నారు. లక్ష్యం నిర్ధేశించుకోవాలని, లక్ష్యసాధనకు పట్టుదలగా కృషిచేయాలని ఆమె సూచించారు.వసతిగృహాల్లో ఉంటున్న టెన్త్,ఇంటర్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు కావాలని, అందుకే పాఠశాలల్లో బోధనతోపాటు ప్రభుత్వం ప్రత్యేకంగా పునశ్చరణ, ప్రేరణ తరగతులు నిర్వమిస్తుందని, విజయదీపికలు అందజేస్తుందని శోభారాణి పేర్కొన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని ఆమె కోరారు. ఎలాంటి మానసికవత్తిళ్ళకు గురికాకుండా ప్రశాంతమనసులై అభ్యశించాలని, శ్రద్ధతో అభ్యశించాలని, ఉపాధ్యాయుల బోధనలను మననం చేసుకుంటుండాలని, పునశ్చరణ, ప్రేరణ తరగతుల్లో అంశాలను గుర్తుంచుకోవాలని శోభారాణి కోరారు. ఈసందర్భంగా పాఠ్యాంశాల్లో నిపుణులైన ఉపాధ్యాయులచే తరగతులు నిర్వమించారు. అనంతరం పరిక్షల కిట్లను శోభారాణి చేతులమీదుగా అందజేశారు. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో టెన్త్‌లో ప్రధమ, ద్వితియ, తృతియ ర్యాంకులు సాధించే విద్యార్థులకు 5116రూపాయలు, 3116రూపాయలు, 2116 రూపాయల వంతున నగదు బహుమతులను అందజేస్తానని మాజీ వసతి గృహ సంక్షేమాధికారి, వెంగంపల్లి ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మస్తానయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు స్పందన (ఆత్మకూరు), కె.నిరంజన్ (రేవూరు), శ్రీకాంత్ (దువ్వూరు), సునీల్(బుచ్చి), ప్రసన్నబాయ్ (కొరిమెర్ల), చంద్రమదన (బుచ్చి), పద్మనాభరెడ్డి (ఆత్మకూరుకాలేజిహాస్టల్), శ్రీనివాసులు (బుచ్చి), చందనస్వరూప, రమణారెడ్డి (సీతారామపురం), రామ్మూర్తి (నర్రవాడ), ఎన్.భాస్కరరావు (వింజమూరు), మహ్మద్‌ఆలీ (మర్రిపాడు), రవి (కంపసముద్రం), భారతి (సిద్దనకొండూరు), సిబ్బంది ఖాజారసూల్, నాగవరప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర లభించలేదు

- నష్టపోతున్న రైతాంగని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డెల్టా ప్రాంతంలో జరుగుతున్న వరి కోతలను ఆదివారం పరిశీలించారు. ఉమ్మడి జిల్లాలోనీ సూళ్లూరుపేట గూడూరు నియోజకవర్గం రైతాంగం మద్దతు ధర కోల్పోయి ధాన్యాన్ని అమ్ముకున్నారు. ప్రస్తుతం మన జిల్లాలో డెల్టా ప్రాంతంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 19550 రూపాయలు ఉండగా బీపీటీ రకం ధాన్యం పుట్టి 16వేలకు కేఎన్ఎం 17వేల రూపాయలకు రైతుల అమ్ముకుంటున్నారు. రైతాంగం ఈ సీజన్లో వ్యవసాయ పెట్టుబడులు కొంత అధికంగానే వ్యయం చేయాల్సి వచ్చింది. కనీస మద్దతు ధరలు లభించకుండానే రైతుల విక్రయాలు జరుగుతుండడం ఆందోళనకరంగా ఉందని రమేష్ తెలిపారు. కనీస మద్దతు ధర రైతుకు లభించేందుకుగాను ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు జరిగేటట్టు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు.

# సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి : సీపీఎం కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ బేబీ అన్నారు. సుందరయ్య స్వగ్రామమైన మండలంలో నెలగాలపాడు గ్రామాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు మండలంలోని సిపిఎం పార్టీ నాయకులు ఎర్రజెండాలతో ఘన స్వాగతం పలికారు అనంతరం నినాదాలు చేస్తూ గ్రంథాలయం వరకు ర్యాలీగా వచ్చి పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలాగానిపాడు గ్రామాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందంటూ సుందరయ్య ఒక భూస్వామి కుటుంబంలో పుట్టి పేదల కోసం ఆస్తులను సైతం పక్కన పెట్టి ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి అని భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ పుచ్చలపల్లి సుందరయ్య వివాహ సమయంలో అన్ని కులాలు అన్ని మతాల వారిని పిలిచి మామేకంగా ఉండేవారిని తెలిపారు. అయితే వారి కుటుంబంలో అనేక విభేదాలు రావడం కూడా జరిగిందని అన్నారు. ఏ పనిలోనూ సుందరయ్య లాభాపేక్ష లేకుండా పనిచేసేవాడని కొనియాడారు తెలంగాణలో అనేక సమస్యలపై పోరాడిన వ్యక్తులలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి సుందరయ్య అని అన్నారు. యువత సుందరయ్య మార్గంలో ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజుల్లో సుందరయ్య ఎక్కడ నుంచి ఎక్కడికైనా సైకిల్ పై ప్రయాణం చేసేవాడిని గుర్తు చేశారు. కామ్రేడ్ సుందరయ్య ఉన్న ఆస్తులన్నీ పేద ప్రజలకు పంచిపెట్టినాడని సుందరయ్య స్ఫూర్తితో కామ్రేడ్ నామ్ తిరుపయ్య ఆ రోజుల్లో తన 20 లక్షల ఆస్తిని పార్టీకి రాసి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. భారత దేశంలోనే సుందరయ్య ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేసినాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణారెడ్డి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సమాజంలోని మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన ఎస్టీ కాలనీలో నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ పాల్గొని ప్రసంగించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళలు, బాల బాలికల సంరక్షణ చర్యలు, ఫోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ క్రైమ్‌లపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టియు ఏఎస్ఐ వై.శ్రీహరి, డి.సతీష్ సిబ్బంది కె.ప్రసాద్, టీవీఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బడ్జెట్

- 12 లక్షల వరకు పన్ను లేదు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** సంవత్సరానికి రూ.12 లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేకుండా కేంద్ర బడ్జెట్‌లో వెసులుబాటు కల్పించిందని, పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి అన్నారు. వేతన జీవుల ముఖాల్లో సంతోషపు వెలుగులు నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి భారతీయులందరి తరపునా కృతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ అని అన్నారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా సాగిందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో రైతులు, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులు రూ.5 లక్షల వరకు రుణం పొందవచ్చని అన్నారు. భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రధానమంత్రి మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం తేదీ 03-02-25 నాడు డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా రద్దు చేయడం జరిగింది. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గుర్తించాలని నగర పాలక సంస్థ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు.



# నెల్లూరు జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎంపిక



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘం కార్యవర్గానికి నెల్లూరు ట్రెజరీ కార్యాలయంలో ఆదివారం ఎన్నికల నిర్వహించడం జరిగింది ఎన్నికల అధికారిగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచల రావు వ్యవహరించారు. అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా బీ.సతీష్ విజయవాడ ఎస్. ఆంజనేయులు (గుంటూరు) వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రెజరీ ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఎన్నికల కార్యక్రమం అనంతరం ఎన్నికల అధికారి మన్నేపల్లి పెంచల రావు, పీ.కిరణ్ కుమార్ ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షులు పి.కిరణ్ కుమార్ సహాధ్యక్షులు సయ్యద్ వహీదుద్దీన్ రహమాన్, వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ కొండూరు మమత, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ వలీ, వైస్ ప్రెసిడెంట్ ఆర్.కొండలరావు, వైస్ ప్రెసిడెంట్ ఐ.ముని సుమంత్, సెక్రటరీ కాకి నరేంద్ర బాబు, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ టీ.విజయ్ కుమారి, జాయింట్ సెక్రెటరీ వి.ముకుందవల్లి, జాయింట్ సెక్రెటరీ ఆర్ భాస్కరరావు, ట్రెజరర్ టి.సౌభాగ్యవతి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కే.దొరబాబు స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఈగ శ్యాం ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పి.జవహర్ తదితరులు ఎన్నికయ్యారు.

## నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను

# సందర్శించిన డీఎస్పీ సింధు ప్రియ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను నగర డీఎస్పీ సింధు ప్రియ ఆదివారం సందర్శించి పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది పని తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయాలని సూచిస్తూ, వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిబ్బంది ఏవైనా వ్యక్తిగా అధికారులను సంప్రదించి, వ్యక్తిగతంగా తనని కలిసి వివరించవచ్చని తెలిపారు. డీఎస్పీ వెంట సీఐ అన్వర్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు




**కావలి, మేజర్‌న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి శాఖ వారి ఆధ్వర్యంలో కావలి పట్టణంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి వైజ్ఞానిక ప్రాంగణంలో ఆదివారం 8, 9, 10 తరగతి విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కావలి ఐఎంఏ గౌరవ సలహాదారులు సైన్స్ క్విజ్ జీవ ప్రదాత డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలోనూ దేశంలోనూ వైజ్ఞానికంగా ముందుకు పోతుందని సైన్సు క్విజ్ విద్యార్థులకి మెదడుకు చురుకుదనాన్ని కలిగిస్తుందని ఫీజులో పాల్గొన్న ప్రతి విద్యార్థి తను ఎంతవరకు కిడ్స్ నాలెడ్జి, జనరల్ నాలెడ్జి, వైజ్ఞానిక నాలెడ్జి ఉందో తెలుసుకోవచ్చని వారి పూర్తి వివరాలను తెలియజేశారు. అనంతరం తేట్టు గ్రామంలోనే మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయిరాలు సోమశిల స్వర్ణలతని ఘనంగా సన్మానించారు. లెక్కల ఉపాధ్యాయులు మహేష్ తన ప్రాస కవితలతో విద్యార్థులను హాజరైన వైద్యులను అలరించి, ఉత్తేజపరిచారు. జన విజ్ఞానిక వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, జానకిరామ్, హరినారపురెడ్డి ఈ సైన్స్ క్విజ్ పోటీలకు వారి వారి వంతున సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్. కే.సుబ్బారావు, సెక్రెటరీ డాక్టర్ గోపికృష్ణ, ట్రెజరర్ డాక్టర్ శివప్రసాద్, సైన్స్ క్విజ్ ఆర్గనైజర్ డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబు డాక్టర్ గంగాధర్ రెడ్డితోపాటు పలువురు వైద్యులు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లుకోదర్, కరస్పాండెంట్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వైఎస్ఆర్‌టీఏ నేతలను పరిచయం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నూతనంగా ఎన్నికైన ఏపీ వైఎస్ఆర్టీఏ నాయకులను ఆదివారం నెల్లూరు సిటీ వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరిచయం చేశారు. నూతనంగా ఎన్నికైన ఏపీ వైఎస్ఆర్‌టిఏ జిల్లా నూతన కమిటీ సభ్యులు కొత్తూరు శివ శంకర్ రెడ్డి వైఎస్ఆర్‌టిఏ మహిళా అధ్యక్షురాలు నీరుకట్ట శ్రీలతకి గోవర్ధన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. జిల్లాలో వైఎస్ఆర్టిఏను బలోపేతం చేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార దిశగా పాటుపడాలని కాకాణి గోవర్ధన్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులకు సూచించారు. పరిష్కారానికి నోచుకోని ఉపాధ్యాయుల సమస్యల విషయంలో మిగిలిన ఉపాధ్యాయ సంఘాలను కూడా కలుపుకొని వైఎస్ఆర్‌టిఏ బలమైన పోరాటాలు సాగించాలని ఆయన తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యేపై అసహనం వ్యక్తపరిచిన రియల్టర్లు

## రసాభాసగా ముగిసిన సమావేశం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని సాయిబాబా గుడి దగ్గర ఉన్న కలయిక కళ్యాణ మండపంలో ఆదివారం సాయంకాలం కావలి పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తో కలిసి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్మారు అంటూ ఎన్‌డిఏ ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభియోగం చేశారు. ఈ విషయంపై ఆదివారం రియాల్టర్లు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం ఇటీవల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి కొంత మేరకు ప్రభుత్వ భూమి ఆక్రమించి వాటిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఎన్డీఏ కావలి ఎమ్మెల్యే కావ్య పలుసార్లు ఆరోపించడం జరిగింది. సమావేశానికి ముందు కొంత వివాదం చోటు చేసుకొన్నది. అయితే ఇటీవల కాలంలో అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వం గుంటలను, మేత పోరంబోకు భూములను ఎన్డీఏ ప్రభుత్వంలో కొంతమేరకు వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు దగ్గర నుంచి తీయడం జరిగింది. వీటి వలన ప్లాట్లు కొన్న వారు నష్టపోతున్నారని వాటి విషయంలో కూడా పూర్తి భరోసాను కల్పించేందుకు, ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఈ సమావేశానికి హాజరైన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మన్నెమాల సుకుమార్ రెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్, చెన్నకేశవ నాయుడు, కాటా శ్రీనివాసులరెడ్డి, ఈతముక్కల బాలమురళి రెడ్డి, అలాగే లాయర్ బాబు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, మేము వేసిన లేఔట్లలో ప్రభుత్వ భూమి ఉన్నది వాస్తవమేనాని ఈ భూమి మీద ప్రస్తుత ఎమ్మెల్యే ఏమి చెప్తే మేము అది చేయడానికి సిద్ధంగా ఉన్నారని, మాలేవుట్లలో స్థలాలు కొన్నవారుకి ఏ నష్టం వచ్చిన మేము భరించేందుకు సిద్ధంగా ఉన్నామని, అలాగే లేఔట్‌లో ప్రభుత్వ భూమి ఉంటే ఇవ్వడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై ప్రస్తుత శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నీ కలిసి సమస్యను ఒక కొలిక్కి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బెంగుళూరులో వ్యాపారాలు చేసుకుంటూ ఎప్పుడో ఒకసారి కావలికి వచ్చినప్పుడు మీ పార్టీ కార్యక్రమంలో ఏమైనా ఉంటే చూసుకొని పోవాలి అంతేకానీ మా జోలికి రావద్దంటూ హితవు ఎత్తవు పలికారు.

## షోరూంని ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ముసునూరు ఆటోనగర్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు గాదం శెట్టి వేణుగోపాల్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ఆటో షోరూం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి హాజరై షోరూంను ప్రారంభించారు. అనంతరం ఆటోను నడిపారు. వ్యాపారం జన్మదిన అభివృద్ధిగా ఎదగాలని వచ్చిన కస్టమర్లకు సరైన సమాధానంతో కష్టమర్లను ఆకర్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అనుముల శెట్టి శివను పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ఆర్యవైశ్య నాయకులు ప్రతి ఆర్యవైశ్య కార్యక్రమంలో ముందుండి నేనున్నాను అను భరోసా కల్పిస్తూ ప్రజలకు అండగా ఉంటున్న అనుముల శెట్టి శివ ఇటీవల అనారోగ్యంతో ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం వారి గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం పడమటి కమ్మంపాడు గ్రామానికి చెందిన హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ టీం ఆధ్వర్యంలో ఆదివారం మెగా మెడికల్ క్యాంపు జరిగింది. డిఎస్ఆర్ వైద్యశాల అధినేత డాక్టర్ దువ్వూరు దయాకర్‌రెడ్డి వైద్య బృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల నుండి విశేషంగా ప్రజలు హాజరయ్యారు. మొత్తం 312 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు వైద్య చికిత్స అందించారు. గ్రామంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో తీవ్ర విషయం జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో తమవంతు సహకారంగా మెడికల్ క్యాంపు నిర్వహించామని సంస్థ వ్యవస్థాపకులు రోండ్ల వెంకట రమణారెడ్డి తెలిపారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి రోగులకు సహకారం అందించిన సంస్థకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చింతగుంట నరసింహారెడ్డి, షేక్ మస్తాన్ వలి, భోమిళ్ళ మురళి, ఏటూరు సుధాకర్ పాల్గొన్నారు.

# 4న వేదగిరిపై సప్త వాహన సేవలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి మాట్లాడుతూ.. 4వ తేదీ రథసప్తమి సందర్భంగా ప్రప్రథమంగా సప్త వాహన సేవలు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, దేవదాయ ధర్మదాయ శాఖా మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, పురపాలక శాఖా మాత్యులు పొంగూరు నారాయణ,నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనలు, సహాయ సహకారంతో గిరిప్రదక్షిణ మార్గంలో అత్యంత వైభవంగా జరుగుతాయని అదేవిధంగా ఉదయం 6.30గంటలకు సూర్యప్రభ వాహనం, 8.30 గంటలకు శేషవాహనం,10.00 గంటలకు హనుమంత వాహనం, 11.30 గంటలకు గరుడసేవ, మధ్యాహ్నం 12.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4.00 గంటలకు సింహవాహనం, సాయంత్రం 5.00 గంటలకు హంస వాహనం, రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనభాగ్యం ప్రసాదిస్తారని కావున భక్తులు అందరు సప్త వాహన సేవలలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. తదుపరి ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు మాట్లడుతూ.. రథసప్తమి అనగా సూర్య జయంతి అని ఆ రోజు అన్ని ప్రధాన దేవాలయంలో సప్త వాహనాలపై స్వామి వారు దర్శనభాగ్యం ప్రసాదిస్తారని ప్రప్రథమంగా ఈసారి వేదగిరి క్షేత్రంలో స్వామి వారు సప్త వాహనాలపై గిరిప్రదక్షిణ మార్గంలో భక్తులకు దర్శనమిస్తారని భక్తులు అందరు పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, అర్చకులు కృష్ణమా చార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు 'నాగార్జున విద్యార్థిని' ఎంపిక



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 'నాగార్జున' ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని కాకులూరు. రూపాళి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైందని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్. లక్ష్మీదుర్గ తెలిపారు. నెల్లూరు నగరంలో విశ్వం ఎడ్యూటెక్ ఆధ్వర్యంలో నేతాజీ ఎంఎస్ఆర్ పైలట్ స్కూల్లో అబాకస్ జోనల్ స్థాయి పోటీలు ఆదివారం జరిగాయి. జోనల్ స్థాయి పోటీలలో సుమారు 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కె.రూపాళి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయిలో విజేతగా నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. త్వరలో విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఈ విద్యార్థిని పాల్గొననుంది. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి అబాకస్ పరీక్షకి ఎంపిక కావడం పట్ల పాఠశాల చీఫ్ అడ్వైజర్ సుబ్బారావు, డైరెక్టర్ ఏ చంద్రశేఖర్, జీఎన్ రెడ్డి, డీన్ సిహెచ్. కృష్ణ, ఏఓ జీవీఆర్ రూపాళిని అలాగే ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. గైడ్ చేసిన ఉపాధ్యాయునీలు పవిత్ర, ఎస్.వైష్ణవిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు జరిగాయి. తొలుత గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. స్కూల్ పిల్లలకు మహాత్మా గాంధీ యొక్క జీవిత విశేషాలు గురించి తెలియజేశారు అనంతరం తినుబండాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన రంజక బడ్జెట్ : డాక్టర్ మహేంద్ర యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంగా దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ తెలుగు కవి గురజాడ వారి వాక్యాలతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2025 కేంద్ర వార్షిక బడ్జెట్ జన రంజకం అని బీజేపీ జిల్లా నేత డాక్టర్ ఒంటేరు మహేంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో భాగంగా ఆంధ్రుల జీవనాడి పోలవరంకి రూ.5936కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి రూ.3295 కోట్లు,విశాఖ పోర్టుకి రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్‌కి రూ.186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ 162 కోట్లు, కేటాయించడం ఆనందంగా ఉందని అన్నారు. రూ.12.70 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక నిర్ణయమని దీని వల్ల మిడిల్ క్లాస్ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ బడ్జెట్ మీద యువతలో అన్ని వర్గాల వారిలో చర్చ జరగాలని అభిప్రాయ పడ్డారు.

# సర్పంచును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి నెల్లూరులోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విడవలూరు మండల దండిగుంట గ్రామ సర్పంచ్ బెల్లంకొండ సుప్రజాను కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం ఆమెకు అందుతున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈయన వెంట డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు పూండ్ల అచ్యుత్ రెడ్డి, దంపూరు సర్పంచ్ ఇనగంటి సురేంద్రరెడ్డి, విడవలూరు వైస్ ఎంపీపీ శీనయ్య, వైసీపీ నాయకులు బెల్లంకొండ శ్రీధర్ ఉన్నారు.

# ఏపీ జెన్కో బ్రేక్ వాటర్ వద్ద విద్యార్థి గల్లంతు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నేలటూరు గ్రామానికి సమీపాన ఏపీ జెన్కో బ్రేక్ వాటర్ వద్ద విశాఖపట్నంకు చెందిన షణ్ముఖ నాయుడు అనే యువకుడు ఆదివారం నీటిలో గల్లంతు అయిన సంఘటన చోటుచేసుకుంది. కృష్ణపట్నం పోర్ట్ పోలీసులు ఈ విషయాన్ని తెలిపారు. నెల్లూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో గల్లంతైన విద్యార్థి ఎంబిబిఎస్ చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో తన స్నేహితులను వెంటబెట్టుకొని ఇక్కడికి వచ్చారు. ప్రమాదవశాత్తు నీళ్ళల్లో పడిపోయారు.. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలము వద్దకు చేరుకొని గల్లంతైన విద్యార్థి కోసం వెతుకులాట ప్రారంభించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# ఉత్తరప్రదేశ్ కార్మికుడు దుర్మరణం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అదాని వరల్డ్ స్కూల్ నందు ఆదివారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సంజీత్ అనే కార్మికుడు దుర్మరణం చెందారు. ఈ నేపథ్యంలో ఈ స్కూల్ నందు ఏసీ మరమ్మతు పనులు చేస్తుండగా బిల్డింగ్ పైనుంచి పడిపోయారు. మద్యం మత్తులో ఉంటుండగా పని చేయడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# కాట్వా క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రి నారాయణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీకాట్వా) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను, ప్యాకెట్‌డైరీను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతులమీదుగా ఆవిష్కరించామని కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. ఈక్యాలెండర్లను అన్నివివరాలతో ఆకర్షణీయంగా రూపొందించామన్నారు. క్యాలెండర్లు ఆవిష్కరించిన మంత్రి నారాయణ అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని కంటే వెంకట రమణమ్మను ఘనంగా సన్మానించి అభినందించామన్నారు. అనంతరం మంత్రి నారాయణను తమ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించామని సుబ్బారావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపికాట్వా ఫౌండర్ పేరూరు ఫణీంద్రకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నకేశవుల రమేష్‌బాబు, జిల్లా గౌరవాధ్యక్షుడు వడ్ల విష్ణుమోహన్, అధ్యక్షుడు దోర్నాల వెంకటరామ్మోహన్, ప్రధానకార్యదర్శి అమిరిశెట్టి హజరత్తయ్య, కోశాధికారి కోట అనిల్‌కుమార్, జిల్లా, నియోజకవర్గాల నాయకులు నల్లగండ్ల మురళీకృష్ణ, దర్శి వెంకటేశ్వర్లు, సంచుల వెంకటేశ్వర్లు, పాపిశెట్టి జానకిరామ్, పర్వతరెడ్డి సుధాకర్, తిరుమలశెట్టి లక్ష్మినారాయణ, రామారావు, ఐ.రామ్మోహన్, గాదిరెడ్డి మురళీ, శెట్టిపల్లి రవీంద్రబాబు, పోటుగారి సుమన్, పరుచూరు అమరేంద్ర, శీలం టింకుబాబు, చెరుకూరు హరికృష్ణ, కొలగాని పెంచలయ్య, పలువురు ఏపి కాట్వా బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయసమైఖ్యత లక్ష్యంగా ఆపస్

- సమస్యలపట్ల అలుపెరుగని పోరాటాలు
- ఘనంగా ఆపస్ ఆవిర్భావదినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జాతీయసమైఖ్యత లక్ష్యంగా, బోధనాపటిమ పెంపొందిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు సాగిస్తున్న యూనియన్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అని ఆయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం అనీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఆపస్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఆపస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చదువులతల్లి సరస్వతి చిత్రపటానికి వారు పూలమాల వేశారు. యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా అనీల్‌కుమార్ ప్రసంగిస్తూ తమ ఆపస్ 1984లో రిజిస్టర్ అయిందని, 2004లో ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు పొంది 2022లో ఏపిసివిల్ సర్వీసెస్ జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్‌నందు శాశ్వత సభ్యత్వం పొందిందన్నారు. రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలతో ముదుకెళుతందన్నారు. ఉపాధ్యాయుల్లో కార్యదక్షత, ఆత్మవిశ్వాసం, విద్యపట్ల చేయాల్సిన కృషిని ఇనుమడింపజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం అవిరళ కృషి చేస్తుందన్నారు. సోదర ఉపాధ్యాయసంఘాలతో సమైక్యతాభావం కలిగి ఉన్నామని, విద్యార్థుల్లో జాతీయభావాలు, దేశభక్తి, మంచిశీలనిర్మాణం, మంచి మూర్తిమత్వం పెంపొందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆపస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.వి.రమణారెడ్డి, జిల్లా గౌరవసలహాదారు పి.సి.వి.రాఘవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.పెంచలరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.పెంచలరెడ్డి, మండల అధ్యక్షుడు వి.శ్రీనివాసులురెడ్డి, మండల ప్రధానకార్యదర్శి కె.పి.నరశింహారెడ్డి, అనంతసాగరం మండల ప్రధానకార్యదర్శి ఎన్.వెంకయ్య, అనంతసాగరం మండల అధ్యక్షుడు మలిశెట్టి వెంకటేశ్వరరావు, ఏఎస్‌పేట మండల కార్యవర్గ సభ్యులు కె.వెంకటేశ్వర్లురెడ్డి, ఏఎస్‌పేట మండల అధ్యక్షుడు వి.గంగాధర్, సీనియర్ నాయకులు వై.సి.నరశింహారెడ్డి, ఎన్.శ్రీనివాసులు, ఆత్మకూరు మండల ఆర్థిక కార్యదర్శి ఎన్.మాధవరెడ్డి, పలువురు ఆపస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రవిద్యార్థిసంఘం

# జిల్లా అధ్యక్షుడుగా మహాంత్‌రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రవిద్యార్థి సంఘం (ఏవీఎస్) నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా ఆత్మకూరుకు చెందిన మహాంత్‌రెడ్డి నియమితులయ్యారు. ఈనెల 1వతేదీ విశాఖపట్టణంలో జరిగిన రాష్ట్ర మహాసభలో మహాంత్‌రెడ్డిని జిల్లా అధ్యక్షుడుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మల్లవరపు అశోక్‌రెడ్డి ప్రకటించారు. ఆత్మకూరు నియోజకవర్గ ఏవిఎస్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న మహాంత్‌రెడ్డిని జిల్లా అధ్యక్షుడుగా నియమించారు. ఈసందర్భంగా మహాంత్‌రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా తనవంతుగా బాధ్యతలు నిర్వహిస్తానని, విద్యాలయాల, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచనలేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను జిల్లా అధ్యక్షుడుగా నియమింపజేసిన రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రెడ్డికి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తురకా ప్రసాద్‌కు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి శంకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలని ఆయన పేర్కొన్నారు. తమ యూనియన్ పటిష్టతకు, బలోపేతానికి కృషిచేస్తానని, తమ యూనియన్ సిద్ధాంతాల మేరకు అందరినీ కలుపుకుపోతూ కొనసాగుతానని మహాంత్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఏవిఎస్ అధ్యక్షుడుగా నియమితులైన మహాంత్‌రెడ్డికి పలువురు సంఘ నాయకులు, విద్యార్థులు, తదితరులు అభనందనలు తెలిపారు.

# షిప్ బ్రేకింగ్ చేస్తున్న వారిని నివారించండి

- బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ప్రళయ కావేరి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండలం జువ్వలదిన్నె ఆర్ పర్వత షిప్ బ్రేకింగ్ చేస్తున్నారని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రిషిప్ బ్రేకింగ్ చేయడం చట్టం విరుద్ధమని వీటి వలన చుట్టుపక్కల ప్రాంతాలవారు తీవ్ర అనారోగ్యాపాలవుతున్నారని సముద్రంలో మత్స్య సంపద పూర్తిగా కనువారవుతుంది విశాఖపట్నంలో కూడా షిప్ బ్రేకింగ్ కార్యక్రమాలు జరక్కుండా అక్కడ మత్స్యకారులు కారులు అడ్డుకొని వాటిని నిలుపుదల చేశారని, తక్షణమే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కలెక్టర్ కలిపి ఈ షిప్ బ్రేకింగ్ చేయకుండా నిలుపుదత చేయాలని లేకపోతే పర్యావరణ శాఖకు, నేషనల్ గ్రీన్ ట్యూనల్ కోర్టులో ఫిర్యాదు చేయడం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ప్రళయ కావేరి వేణుగోపాల్ తెలిపారు.

# త్యాగం, సంపద మధ్య సమతుల్యతతో జీవనవిధానం సాగాలి

### మంచిమాటలో "వెలిశెట్టి"

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** త్యాగం, సంపద మధ్య సమతుల్యతతో జీవనవిధానం అవలంభించడం మంచి పరాణామమని తెలుగు భారతి సేవాసమితి గౌరవసలహాదారు, విశ్రాంత ఉపాధ్యాయులు వెల్లిశెట్టి నారాయణరావు పేర్కొన్నారు. ఆత్మకూరులో తెలుగుభారతిసేవాసమితి ఆధ్వర్యంలో ఆనవాయితీగా సాగుతున్న మంచిమాట కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా 'యశోదనవ్వింది' అనే అంశంపై ప్రధానవక్తగా నారాయణరావు పాల్గొని ప్రసంగించారు. దేవదత్తుడు, గౌతమబుద్ధుడు మార్గాలు పూర్తిగా విభిన్నంగా ఉంటాయన్నారు. సమత, మోక్షం అందించే మార్గం గురించి దయ, కరుణ కలిగి ఉండాలని బుద్ధుడు తెలిపారన్నారు. అన్నిజీవులపట్ల ప్రేమ ఉండాలన్నారని, దేవదత్తుడు బుద్ధిని శిష్యుడుగా ఉన్నా బౌద్ధసంఘంపై తన ఆదిపత్యాన్ని నెలకొల్పాలని ఆశపడ్డాడని ఆయన వివరించారు. తన వ్యక్తిగత గర్వం, అహంకారంవలనే ఆయన బుద్ధుని బోధనలకు వ్యతిరేకంగా వెళ్ళి ఫలించక తాను చేసిన తప్పులకు శిక్ష అనుభవించాడని నారాయణరావు వివరించారు. ధర్మమార్గంలో నడవాలని బుద్ధుడు చూపిన మార్గం నైతికత, కరుణ, ధర్మంపై ఆధారపడి అహంకారాన్ని విడనాడాలని వివరించారు. సత్యమే విజయాన్ని సాధిస్తుందని, బుద్ధుని మార్గం విజయం సాధించిందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెద్ద వెంకటరెడ్డి, గౌరవాధ్యక్షుడు అంకినపల్లి గోవిందరెడ్డి, సమాధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవసలహాదారులు ఎస్.వి.రమణయ్య, సోమవరపు యానాదిరెడ్డి, కె.వి.శేషారెడ్డి, ఆర్థిక కార్యదర్శి ఒమ్మిన సుబ్రహ్మణ్యం, ప్రచారకార్యదర్శి కలిశెట్టి రవీంద్ర కుమార్, ఉపాధ్యక్షులు ఏ.నారశింహారెడ్డి, ఎం.పెంచలరెడ్డి, ఓంకారం శ్రీనివాసరాజు, కృష్ణయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మంచిమాట సదస్సులో ప్రసంగిస్తున్న వెలిశెట్టి నారాయణరావు

# ప్రొసీడింగ్ ఆర్డర్స్ జారీ చేయకుండా ఎలక్షన్స్ ఎలా జరుపుతారు..

## విరుద్ధంగా ట్రెజరీ కార్యవర్గ ఎన్నికలు ప్రక్రియ : ఏపీటీఎస్ఏ రాజేష్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ట్రెజరీలో కార్య వర్గ ఎన్నికలు ఎలా జరుపుతారంటూ ఆంధ్ర ప్రదేశ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సర్వీసు అసోసి యేషన్ నేతలు వి.రాజేష్‌బాబు, పివి కిషోర్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఆదివారం నెల్లూరులో వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సర్వీస్, బైలా ప్రకారం జిల్లా జనరల్ బాడీ మీటింగ్ పెట్టాలని పత్రిక ప్రకటన చేయాలన్నారు. అదేమీ చేయకుండా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొసెడింగ్స్ ఆర్డర్స్ జారీ చేయకుండా ఎలక్షన్ ఎలా జరుపుతారని ప్రశ్నించారు. దీనిని జిల్లా ఖజానా కార్యాలయం ఉద్యోగులు తరపున ఖండిస్తున్నామన్నారు. ఎన్ని కలు చెల్లదంటూ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కోర్టు అమరావతిలో కేసు వేసినారంజ్ విచారణ లో ఉన్నదన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి ఎన్నికలు జరుపుకుంటే అమరావతి హైకోర్టులో ఇరు వర్గాలు కేసులు పెట్టినందు వల్ల ఎన్నికలు జరుపుకోవడం వీలుకాదని ఇదే పెద్దలు చెప్పు కుంటూ వచ్చారన్నారు. చీకటి రాజకీయాలు చేస్తూ 24 గంటలు ముందు జిల్లా ఖజానా సిబ్బంది ఆదివారం ఉదయం 10 గంటలకు ఎన్నికలు జరుపుతున్నామని ఏకపక్షంగా సమా చారం లేకుండా ఎలక్షన్ నిర్వహించే ఎలక్షన్ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వ కుండా వీళ్ళ ప్రలోభాలకు సహకరించే అధికారు లను ఏర్పాటు చేసుకుని ఎన్నుకున్నారన్నారు. ఏపీటీఎస్ఏ బైలాకు వ్యతిరేకంగా ఎన్నిక నిర్వహించినందుకు ఈ ఎన్నికను ఖండిస్తున్నామన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం : సీపీఐ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండ లంలోని అఖిల భారత రైతుకుల సంఘం నాయ కులు వికసిత్ భారత్ -2047 లక్ష్యమంటూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ (50,65,345 కోట్లు) సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదే తప్ప, సామాన్యులకు, రైతు కూలీలకు, కౌలు రైతులకు ఏం ప్రయోజనం లేదని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కమిటీ కార్యదర్శి డి.పి.పోలయ్య ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మరో సారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడి యాసలు చేసింది. విభజన హామీలను పక్కన పెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపించింది. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివ ర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే లేదు. నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. దేశంలో నేటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయరంగానికి కేవలం 2.51 శాతం (1,71,437 కోట్లు) కేటాయించి చేతులు దులు పుకున్నది. ఎరువుల సబ్సిడీలో 3,412 కోట్లకు కోత విధించింది. వ్యవసాయ కూలీల, కౌలు రైతుల గురించి బడ్జెట్లో కనీస ప్రస్తావనే లేకుండా పోయింది. అంతేకాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జె ట్లో జాడే లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2020-21 బడ్జెట్లో 1,11,170.86 కోట్లు కేటాయిస్తే నేటి బడ్జెట్లో 86వేల కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ప్రజల ఉపాధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం అవుతున్నది. విద్య, వైద్య రంగాలకు సైతం అరాకొర నిధులే కేటాయించారని తెలిపారు. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి, సామాన్యులకు ఒరిగిందేమీ లేదు. ఇది అంకెల గారడి బడ్జెట్ మాత్రమేనని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 5,396 కోట్లు కేటాయిస్తే నిర్వాసితుల పరిహారం, పునరావాసం గురించి కనీస ప్రస్తావనే లేదు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47వేల కోట్లు విలువ చేసే వాటాలను ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలోకి 100శాతం ఎఫ్డిఐలను అనుమతిస్తు న్నది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మరింత వేగవంతం చేయడానికి కేంద్రం ముం దుకెళ్తున్నది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్నది. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమంటూనే బడ్జెట్లో మాత్రం వారికి మొండి చేయి చూపారు. కార్పొరేట్లకు మాత్రమే ప్రయోజనం చేకూరే బడ్జెట్ ఇదని విమర్శించారు. వ్యవసాయ రంగా నికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి విభజన హామీల అమలుకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వైసీపీ విప్‌గా 5వ వార్డు కౌన్సిలర్ షాహుల్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ వైస్ చైర్మన్‌ల ఎన్నిక సోమవారం జరగనుంది. ఈ నేపథ్యంలో వైసీపీలో గెలిచి టిడిపిలో చేరిన వారిపై విప్ జారీ చేసేందుకు ఐదో వార్డ్ కౌన్సిలర్ షాహులను వైసిపి విప్‌గా నియమించడం జరిగింది. దీంతో వైసిపి కౌన్సిలర్లు పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేస్తారా లేదా విప్ జారీ చేస్తున్న కారణంగా వైసిపికి అనుకూలంగా ఓటు వేస్తారా అనేది ఉత్కంఠ భరితంగా చెప్పకనే చెప్పవచ్చును వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఫలితాలు ఎలా ఉంటాయి అనే విషయంలో మీ మాంస నెలకొని ఉంది మూడో తేదీ జరుగనున్న ఎన్నిక ఫలితాలపై బుచ్చి ప్రజలు పలు వర్గాల వారు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారనే చెప్పాలి.

## వైసీపీ అభ్యర్థులను ప్రకటించిన ప్రసన్నకుమార్ రెడ్డి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి నగర పంచా యతీ వైస్ చైర్మన్‌ల ఎన్నికపై సర్వత్ర ఉత్కంఠ నెల కొంది. ఎన్నిక ఒక వ్యూహాత్మకంగానే జరగనుంది. అలాగే ఎన్నిక రోజుకొక మలుపు తిరుగుతున్నట్లు కూడా తెలుస్తుంది ఏది ఏమైనా మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఎట్టకేలకు ఎన్నిక బరిలో వైసీపీ తరపున 12వ వార్డు కౌన్సిలర్ యానాదిరెడ్డిని, 16వ వార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మను అభ్యర్థులుగా ప్రకటించారు.

## ఆటో బోల్తా.. ఒకరు మృతి ఇద్దరికి గాయాలు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం శనివారం రాత్రి దేవరేమోరు నుండి సైదాపురం వైపు వెళుతున్న ఆటో కలిచేడు పిల్లాయి గని వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 సిబ్బంది తక్షణమే క్షతగాత్రులను పొదలకూరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. మల్లారపు రమేష్ అనే వ్యక్తికి పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న సమయంలో పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రమేష్ అనే వ్యక్తి మృతి చెందాడని నిర్ధారించారు. తదుపరి మృతి చెందిన వ్యక్తిని పంచనామా కార్యక్రమాలు చేయుటకు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరుకు చెందిన దాసరి శ్రీనివాసులు నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాసరి శ్రీనివాసులు అనా రోగ్యంతో మృతి ఎందుకు ఆయన చివరి కోరిక మేరకు మనసేవా సంస్థ సహకారంతో ఆయన నేత్రాలను నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కి దానం. చేసినట్లు తెలిపారు. నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు సేకరించినారు.

## వైభవంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి, దత్తాత్రేయస్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆదివారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా వేదపండితులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం మంత్రోచ్ఛరణాల నడుమ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమానికి గ్రామంతోపాటు పరిసర గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయాకర్పూరం ఆందజేసి మొక్కులు తీర్చుకొన్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వానరాలు మృత్యువాత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సర్వరాబాదు గ్రామ సమీపం లోని 167-బీజీ జాతీయ రహదారి పక్కనే ఉన్న జామాయిల్ చెట్లలో 20 వానరాలు మృతిచెందిన విషయం ఆదివారం వెలుగు చూసింది. ఎవరో వానరాలపై విషప్రయోగం చేసి అవి మృతిచెందడంతో అటవీ ప్రాంతంలో పారేసినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసు, అటవీ శాఖాధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని వానరాలు పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

## హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై హర్షం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడంపై టీడీపీ లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అయితే నెల్లూరు జిల్లాను కర్నూల్‌లో కలపకుండా, అమరావతి హైకోర్టులోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు జిల్లా వాసులకు అమరావతి అయితేనే అనుకూలంగా ఉంటుందని, ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక షాదీమంజిల్లో ఆదివారం సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు తరగతి గదిని ఆకర్షణీయంగా రూపొందించడం ఎలా అనే అంశంపై జనవిజ్ఞానవేదిక జాతీయ, రాష్ట్ర నాయకులు బ్రహ్మరెడ్డి, డాక్టర్ సుధాకర్‌రెడ్డిలు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తరగతి గదులను విద్యార్థులను ఆకర్షించేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు సులభతరహాలో విద్యాబోధన చేస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశాలు ఉంటాయన్నారు. సైన్స్ అంశాలకు సంబంధించి పలు విషయాలను దృశ్యరూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, గోపాల్నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

